అంబాజీపేట ఎంపిడిఒగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట ఎంపిడిఒగా డి.శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. 'అంబాజీపేట ఎంపిడిఒ ఎవరో ..!' అనే శీర్షిక ఐజీవల 'ప్రజాశక్తి'కి ప్రచురితమైన కథనానికి జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. ఇక్కడ నుంచి డిప్యూటేషన్ పై రాజ మహేంద్రవరం రూరల్ వెళ్లిన శ్రీనివాసరావును యథాస్థానానికి ఎట్టకేలకు బదిలీచేశారు. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఇఒపి ఆర్‌డి బి.మమత, మండలపరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో రాజకీయ నాయకుల ఫొటోలతో ఉన్న ఫ్లెక్సీలతో తొలగింపుపై దృష్టి సారిస్తామని ఎంపిడిఒ తెలిపారు.

డి.శ్రీనివాసరావు

మోగిన ఎన్నికల నగారా

ఎన్నికల షెడ్యూల్ విడుదల
అమల్లోకి వచ్చిన కోడ్
ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. ఇప్పటికే జిల్లాలో వేడెక్కిన రాజకీయం ఎలక్షన్ నోటిఫికేషన్ ప్రకటనతో మరింత హాట్‌గా మారింది. ఎన్నికల ప్రకటనతో జిల్లా పాలన అధికారుల చేతుల్లోకి మారింది. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి అధికారులు పనులు చాలా వరకూ పూర్తి చేశారు. మిగిలిన వాటినీ వేగవంతం చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ కూయడంతో జిల్లాలో నాయకుల విగ్రహాలకు ముసుగులు పడ్డాయి. ఫ్లెక్సీల తొలగింపునకు రంగం సిద్ధమైంది.

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓటర్ల వివరాలు

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 15,10,472 మంది ఓటర్లుగా నమోదయ్యారు. జిల్లా ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రకారం వీరందరూ ఓటర్ల లిస్టులో ఉన్నారు. ఇందులో 7,50,066 మంది పురుష ఓటర్లు, 7,60,389 8,10,781 మంది స్త్రీ ఓటర్లు, 17 మంది ఇతరులుగా ఉన్నారు.

నియోజకవర్గం	ఓటర్లు	పోలింగ్ బూత్‌లు
కొత్తపేట	2,48,392	262
రామచంద్రపురం	2,00,147	239
మండపేట	2,17,645	223
అమలాపురం	2,10,891	235
రాజోలు	1,95,190	205
పి.గన్నవరం	1,96,337	212
ముమ్మిడివరం	2,41,870	268

ప్రజాశక్తి-అమలాపురం

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ శనివారం విడుదలైంది. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. నాలుగో విడతలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18న అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అవుతుంది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మే 13న ఎన్నికల పోలింగ్ ఉంటుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలను విడుదల చేస్తారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 21 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇప్పటికే అధికారులు ఎన్నికల ఏర్పాట్లను దాదాపుగా పూర్తి చేశారు. మూడు జిల్లాల్లోనూ 13 వేల మంది ఎన్నికల సిబ్బందిని నియమిస్తున్నారు. 21 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలకు తగ్గట్టుగా ఎన్నికల సిబ్బందిని సమకూర్చుకోవడానికి అధికారులు కసరత్తులు చేస్తున్నారు. కాకినాడ జిల్లాలో 1,637, తూర్పుగోదావరి జిల్లాలో 1,644, కోనసీమ జిల్లాలో 1,569 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఒక్కో పోలింగ్ స్టేషన్లో ఒక పీఓ, ఒక ఏపీఓ, ఇద్దరు పోలింగ్ క్లర్కులు, మరో ఇద్దరు విధుల నిర్వహించే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో పాటు 20 శాతం సిబ్బందిని అదనంగా అందుబాటులో ఉంచుతారు.ఇలా మొత్తంగా 13,032 మందితో పాటు 5,814 మంది అదనంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న వివిధ శాఖల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలు 45 అంశాలతో కూడిన ప్రత్యేక ఫార్మాట్లో అప్లోడ్ చేయాలని ఇప్పటికే అన్ని శాఖలకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు ఉద్యోగులు వ్యక్తిగతంగా అన్ని వివరాలను నమోదు చేసి అప్ లోడ్ చేశారు.

ఉమ్మడి జిల్లాలో 4,850 పోలింగ్ కేంద్రాలు

మూడు జిల్లాల్లో ఏడేసి అసెంబ్లీ నియోజకవర్గాలుండగా కాకినాడ జిల్లా పరిధిలో 1,637, తూర్పుగోదావరి జిల్లాలో 1,644, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1,569 పోలింగ్ కేంద్రాలున్నాయి. వీటిలో సమస్యాత్మకంగా ఉన్న 2,426 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. మిగిలిన కేంద్రాల్లో వీడియో కెమెరాల ద్వారా పోలింగ్ ప్రక్రియను చిత్రీకరిస్తారు.

అంబాజీపేట మండలం గంగలకుర్రు పంచాయతీ వద్ద క్లాత్‌తో మూసివేసిన వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం

వరప్రసాదరావు (ఎంపీ అభ్యర్థి)

పినిపే విశ్వరూప్

విప్పర్తి వేణుగోపాలరావు

గొల్లపల్లి సూర్యారావు

తోట త్రిమూర్తులు

చిర్ల జగ్గిరెడ్డి

పొన్నాడ సతీష్‌కుమార్

పిల్లి సూర్యప్రకాష్

వైసిపి అభ్యర్థులు వీరే

ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల ప్రకటన

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన వైసిపి అభ్యర్థుల జాబితాను సిఎం, పార్టీ అధ్యక్షుడు వైఎస్.జగన్మోహన్ రెడ్డి శనివారం ప్రకటించారు. అమలాపురం పార్లమెంట్ సభ్యునిగా-రాపాక వరప్రసాదరావును ప్రకటించారు. అమలాపురం-పినిపే విశ్వరూప్, మండపేట-తోట త్రిమూర్తులు, రామచంద్రపురం-పిల్లి సూర్యప్రకాష్, ముమ్మిడివరం-పొన్నాడ వెంకట సతీష్ కుమార్, కొత్తపేట-చిర్ల జగ్గిరెడ్డి, రాజోలు-గొల్లపల్లి సూర్యారావు, పి.గన్నవరం-విప్పర్తి వేణు గోపాల్ రావు ను అసెంబ్లీ అభ్యర్థులుగా ప్రకటించారు.

జిల్లా కోర్టు మంజూరుపై బార్ అసోసియేషన్ హర్షం

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గం లో జిల్లా కోర్టు మంజూరు కావడంతో రామ చంద్రపురం బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. జిల్లా కోర్టు మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు నుంచి ఉత్తర్వులు జారీ కావడంతో బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేశ్వరరావును, జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు నాయక్‌ను కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా కోర్టు మంజూరు తో పరిసర మండలాలైన రాయవరం, మండపేట కపిలేశ్వరపురం, ఆలమూరు, కె.గంగవరం, రామచంద్రపురం, అనపర్తి, బిక్కవోలు తదితర ప్రాంతాల వాసులకు ఉపయోగకరంగా ఉంటుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్, కార్యదర్శి వాడ్రేవు సాయి ప్రసాద్, సభ్యులు వీర్రెడ్డి, డివిఎస్.శర్మ, సత్యనారాయణ తదితరులు తెలిపారు.

హైకోర్టు ఉత్తర్వులను చూపుతున్న సీనియర్ సివిల్ జడ్జి బార్ అసోసియేషన్ సభ్యులు

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి బాలబాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదానట్రస్ట్‌కు దాత విరాళం శనివారం అందజేశారు. అనపర్తి మండలం, బాపిరాజ్ పేట వాసులు పడాల వెంకట రెడ్డి, చంటమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పడాల సత్తిరెడ్డి పద్మావతి, వెంకట రెడ్డి ప్రత్యూష, ఆనంద్ స్వరూప్ రెడ్డి, కార్తీక్ లక్ష్మి నారాయణరెడ్డి ప్రతి ఏటా స్వామి వారి కళ్యాణం (జేష్ఠశుద్ధ ఏకాదశి)రోజున అన్నదానము జరిపించే నిమిత్తం రూ.10 వేలు విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, సభ్యులు సిబ్బంది దాతకు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదంలు అందజేశారన్నారు

దర్శనం, లడ్డు టిక్కెట్లు విక్రయాల ద్వారా రూ.1,54,885, నిత్యాన్నదానట్రస్ట్ కు రూ.42,871 మొత్తం రూ.1,97,756 ఆదాయం వచ్చిందనిళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. 2,984 మంది యాత్రికులు స్వామి వారిని దర్శించుకోగా 2,163 మంది భోజన ప్రసాదం స్వీకరించరన్నారు.

గ్రామాభివృద్ధే వైసిపి లక్ష్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

గ్రామాభివృద్ధే వైసిపి లక్ష్యమని పార్టీ ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. కందుల పాలెం గ్రామంలో శనివారం గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ పరిధిలోగల గొల్లలచెరువు గ్రామంలో ఆయన పర్యటిం చారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు గుత్తుల అచ్యుత వేణి, శ్రీనివాస్, వైట్ల హరికిషన్‌బాబు, పాముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



కేడర్‌తో మాట్లాడి నిర్ణయం

ఎన్నికల నిర్వహణకు మార్గదర్శకాలు జారీ

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

భారత ఎన్నికల సంఘం ఈనెల 16వ తేదీ శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు పార్లమెంట్, అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఉత్తర్వులు, మార్గదర్శకాలు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వెల్లడించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ స్థానిక కలెక్టరేట్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించి భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్ పై వివరణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఎన్నికల ప్రవర్తన నియమావళి తొలగిస్తున్నట్లు లిఖిత పూర్వకమైన ఆదేశాలు వచ్చేవరకు కోడ్ అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో మూడు రకాల ఆస్తులు ఉంటాయని వాటిలో ఒకటి ప్రభుత్వం, రెండోది పబ్లిక్కు, మూడోది ప్రయివేట ఆస్తులుగా విభజించారని అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పబ్లిక్ ఆస్తుల పైనా, ప్రయివేటు ఆస్తులపైనా రాజకీయ నాయకుల బ్యానర్లు కటౌట్లు పూర్తిగా వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిను అనుసరించి బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల లో అనాథరైజ్డ్ గా రాజకీయ నాయ కుల హోర్డింగ్స్, కటౌట్లు, ఫ్లెక్సీలు లేకుండా జాగ్రత్తలు రిటర్నింగ్ అధికారులు జాగ్రత్తలు పాటిం చాలన్నారు. ప్రయివేటు ఆస్తులు పై కూడా రాజకీయ ప్రసార సంబంధమైన ఫ్లెక్సీలు కటౌట్లు నియమావళి ప్రకారం ఉండ రాదని ఆయన స్పష్టం చేశారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ఏ విధమైన ప్రచార బోర్లు లేకుండా మెలకువలు పాటించాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు మోడల్ కోడు అమలు అధికారిగా వ్యవహరి స్తారని స్పష్టం చేశారు. నిధులు మంజూరై అభివృద్ధి పనులు కొనసాగుతున్న వాటిపై ఏ విధమైన అభ్యంతరం లేదని నిధులు మంజూరై ఇప్పటి వరకు చేపట్టని పనులను ప్రస్తుతం ప్రారంభించరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి శాఖ వారీగా మంజూరైన పనులు, జరుగుతున్న పనులు పై సమీక్షించి ఒక స్పష్టతకు రావడం జరుగుతుందన్నారు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ప్రతి మండలానికి నియమించడం జరిగిందన్నారు. ఎన్నిసి కోడ్ ఉల్లంఘనలపై కంట్రోల్ రూమ్ కు, సి విజిల్ యాప్కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడ కూడా కులం, మతం పేరుతో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ప్రకటనలు లేకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. సి -విజల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలు మినహా ఏ ఒక్క రాజకీయ నాయకుల విగ్రహా లు కనిపించకుండా తాత్కాలికంగా మూసివేయాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ కొరకు 1950 టోల్ ఫ్రీ మరియు ఎన్జీఆర్ ఎస్ లేదా కంట్రోల్ రూమ్ ల ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని హాయ్ అక్క ఫిర్యాదులపై ఎన్నిసి టీమ్లు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు మెజిస్టీరియల్ పవర్ తో కేసులు నమోదు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, పార్లమెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.ఝాన్సీ రాణి తదితరులు పాల్గొ న్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఎన్నికల నియమావళిపై అవగాహనా సదస్సులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన సదస్సులు శనివారం నిర్వహించారు.

ఆలమూరు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసిసి) మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఒ ఎ.మేరీ రోజ్, తహశీల్దార్ డివిఎస్.అనిల్ కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో కార్యదర్శులకు, విఆర్ఒలకు, బిఎల్ఒలకు ఎంసిసిపై సమీక్ష సమావేశం నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దగ్గరనుంచి 24 గంటల్లో చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అవగాహనలో భాగంగా బెనర్లు, ఫ్లెక్సీలు, కటౌట్లు వంటివి తొలగింపు, నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడగడం, వివిధ పార్టీల జెండాలు తొలగింపు వంటి తదితర అంశాలను ఎలా అమలు చేయాలో వారు వివరించారు. అలాగే కోడ్ అమలులో ఎవరు అలసత్వానికి లోను కాకుండా స్థిరమైన చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఇవిఎంలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ పి.సాలెంరాజు, మండల పరిషత్ ఎఒ వి.రామ్ స్వరూప్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, కార్యదర్శులు, విఆర్ఒలు, బిఎల్ఒలు, తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** ఎన్నికల ప్రవర్తన నియమావళి పై శనివారం ఎంపిడిఒ ఎస్. వెంకటేశ్వరరావు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రేడ్-5 కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఎన్నికల కోడ్ చేసిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయంలో, ప్రభుత్వ స్థలంలో రాజకీయ నాయకుల ఫోటోలు కాని ఫ్లెక్సీలుగాని ఉండరాదని మరియు గ్రామాల్లో ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పకుండా పాటించవలనేని అందరు పంచాయితీ కార్యదర్శులకు తెలియజేశారు. **ఉప్పలగుప్తం** సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిని విధిగా అమలు చేయాలని అధికారులు సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు అవగాహనాసదస్సు నిర్వహించారు. సదస్సులో విఆర్ఒలు పంచాయతీ కార్యదర్శులు బి ఎల్ ఒ లు సచివాలయ మహిళా పోలీసులు పాల్గొనగా వారికి తహశీల్దార్ టి.మల్లికార్జునరావు, ఎంపిడిఒ కెవి.ప్రసాద్, ఎస్ఐ కెఎం. జోషి పలు సూచన చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి వచ్చిన నాటి నుంచి ముగిసే వరకు పార్టీల ప్రచారంలో ఉద్యోగులు పాల్గొనరాదని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులపై ఉన్న వివిధ రాజకీయ నాయకుల కటౌట్లు ఫ్లెక్సీలు పోస్టర్లు తొలగించాలన్నారు. అంబులెన్స్ తదితర వాహనాలపై ఉన్న రాజకీయ నాయకుల చిత్రాలను తొలగించాలన్నారు.

అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ నాయకుల ఫొటోలు తప్ప మరే రాజకీయ పార్టీల నాయకులు ఫొటోలు ఉండకుండా తొలగించాలన్నారు. ఒత్తిళ్లకు లొంగకుండా ఆయా గ్రామాల్లో నెలకొల్పిన రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలన్నారు. అలాగే పార్టీల ఫ్లెక్సీలు హోర్డింగ్‌లు తదితర వాటిని తొలగించాలని ఆదేశించారు. అనంతరం ఎన్నికల ప్రవర్తన నియమావళి తెలుపుతూ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

ఆలమూరులో మాట్లాడుతున్న ఎంపిడిఒ మేరీ రోజ్, తహశీల్దార్ అనిల్ కుమార్

ఉప్పలగుప్తం ఎంపిడిఒ కార్యాలయంలో మాట్లాడుతున్న అధికారులు

జాతీయ లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కక్షి దారులకు సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్‌ల ముఖ్య ఉద్దేశ్యం అని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జరిగిన లోక్ అదాలత్ లో పలు కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. దీనిలో భాగంగా 87 కేసులు పరిష్కరించబడ్డాయి. వీటిలో క్రిమినల్, ఎంసి కేసు ద్వారా రూ.4 లక్షలు, 5 సివిల్ కేసులు ఒఎస్ మని రూ.17 లక్షల 45 వేలు, ఒఎస్ టైటిల్ 1 ద్వారా రూ.1 లక్ష 60 వేలు, క్రిమినల్ ఎంపి ద్వారా రూ.4లక్షలు, డివిసి మరియు ఎన్ఐ యాక్ట్ కేసుల ద్వారా రూ.3 లక్షల 23 వేలు, ఐ పిసి సిసి 46 కేసులు ద్వారా రూ.12 లక్షల 93 వేలు, అడ్మిషన్ కేసులు 214 ద్వారా రూ.17 లక్షల 56 వేలు, పిఎల్‌సి బ్యాంకు కేసులు16 ద్వారా రూ.4లక్షల 87 వేలు, బిఎస్ఎన్ఎల్ కేసులు 14 ద్వారా మొత్తం అపరాధ రుసుము రూ.44 లక్షల20 వేలు వసూలు చేసినట్లు మేజిస్ట్రేట్ తెలిపారు. కేసుల పరిస్కారానికి రాజీయే మార్గమని సూచించారు. ఈ అదాలత్‌లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఎల్‌వి.ప్రసాద రావు, అడ్వకేట్స్ కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

కేసులు పరిష్కరిస్తున్న మేజిస్ట్రేట్

శాశ్వత భూ హక్కు పత్రాల పంపిణీ

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలో గల గ్రామాల్లోని లబ్ధిదారులకు శాశ్వత భూహక్కు పత్రాలను శనివారం అయినవిల్లి తహశీల్దారు కార్యాలయం వద్ద పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు చేతులు మీదగా పంపిణీ చేశారు. తహశీల్దార్ డిఎల్.ప్రమద్వర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు శ్రీ గన్నవరపు శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు కుడుపూడి విద్యాసాగర్ , వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** సచివాలయం వద్ద శనివారం లబ్ధిదారులకు ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు తనయుడు పృథ్వీరాజు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి ఆబ్బు, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, మండపేట నియోజకవర్గం పరిశీలకులు చల్లా ప్రభాకర్ రావు, ఎంపిటిసి సభ్యులు శ్రీలం భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లిలో భూహక్కు పత్రాలు అందిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ పరిధిలో సర్పంచ్ అరుణకుమారి చంద్రశేఖర్ శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా బడుగు వారి పేటలో సుమారుగా రూ.6 లక్షలతో శ్మశాన వాటిక రోడ్డు, శ్మశానవాటికలో స్నానాలు చేయుటకు షవర్ కొరకు వాటర్ లైన్, ఎమ్ఎస్ఎన్ కాలనీలో రూ.8 లక్షల తో సిసి రోడ్డు, గ్రావెల్ రోడ్డు, వైఎస్ఆర్ కాలనీలో రూ.2 లక్షల తో గ్రావెల్ రోడ్డు వేయుటకు శంకుస్థాపలు చేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, ఎంపిటిసి సభ్యురాలు మెండు గంగా భవాని, వార్డు సభ్యులు జొన్నాడ పల్లాలమ్మ, వైసిపి నాయకులు, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ప్రవీణ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంటగా డాక్టర్ ఎం. ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను శనివారం పలువురు ఆసుపత్రి సిబ్బంది అభినందించారు. గతంలో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపరిండెండెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన బదిలీపై అనకాపల్లి వెళ్లారు. వైద్య ఆరోగ్యశాఖ అనుమతితో తిరిగి రామచంద్రపురం లోనే పనిచేశారు. ఆయనకు ఉద్యోగోన్నతి లభించి తిరిగి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ తనకు ఉద్యోగోన్నతి లభించిందని సోమవారం పూర్తి బాధ్యతలు తీసుకుంటున్నానని వివరించారు. పలువురు డాక్టర్ ప్రవీణ్ ను అభినందించారు.


ఉద్యోగోన్నతి పొందిన ప్రవీణ్‌ను అభినందిస్తున్న వైద్యులు

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక రైల్వే స్టేషన్ రెండవ నంబర్ ప్లాట్ ఫారం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సుమారు 50-60 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతదేహాన్ని శనివారం జిఆర్‌పి పోలీసులు గుర్తించి స్టేషన్ మాస్టర్‌కు తెలియచేశారు. అనంతరం ఆ మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనారోగ్య కారణంగా మృతి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. అతడు బిక్షగాడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

మండలంలో పోలీస్ కవాతు

ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ప్రజాశక్తి-మండపేట

సార్వత్రిక ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రూరల్ సిఐ శ్రీధర్ కుమార్, సిఐఎస్ఎఫ్ సిఐ శర్మ, రూరల్ ఎస్ఐ చైతన్య కుమార్ అన్నారు. శనివారం తాపేశ్వరం గ్రామ సచివాలయంలో స్థానిక ఐతో ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వేచ్ఛా యుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మండలంలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. అనంతరం చిన్న ద్వారపూడి, ఇప్పనపాడు, తాపేశ్వరం గ్రామల్లో సిఆర్పిఎఫ్ కవాతు నిర్వహించారు.

టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ సమావేశానికి న్యాయవాదుల హాజరు

ప్రజాశక్తి-అయినవిల్లి

టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ సమావేశానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చెందిన పలువురు న్యాయవాదులు హాజరయ్యారయినట్లు పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు బదుగు భాస్కర్ జోగేష్ తెలిపారు, ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టిడిపి జనరల్ ఎలక్షన్ సమ్మిట్ విజయవాడ ఐన్ఎపేట లీగల్ ఎన్ఎస్.కన్వెన్షన్ హాల్లో శనివారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై జరగబోయే ఎన్నికల్లో లీగల్ సెల్ నిర్వహించాల్సిన పాత్రను గురించి తదితర అంశాలను వివరించారని అన్నారు. కార్యక్రమంలో ఎం.అమ్మాజీ, ఎ. సురేష్, కె.తాతారావు, సి.హెచ్.ఉజయ్ కుమార్, ఆర్ఎస్ఎస్.మూర్తి, ఎన్.శ్రీనివాస్, డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారని వివరించారు.

ఉచిత హోమియో వైద్యశిబిరం

ప్రజాశక్తి మండపేట

మండలంలోని అర్తమూరు గ్రామంలో ఎస్‌బిఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 169 వ ఉచిత హోమియో శిబిరాన్ని ట్రస్ట్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, మాజీ ఉమ్మడి రాష్ట్ర గిడ్డంగిల శాఖ సంస్థ చైర్మన్, వ్యవసాయ వేత్త మేడపాటి నాగచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత హోమియో వైద్యాన్ని చేరే వేదికగా ట్రస్ట్ కృషి చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ ను అభినందించారు. శిబిరంలో రాజమహేంద్రవరం అల్లు రామలింగయ్య వైద్య బందం వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో పలువురు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పాల్గొన్న బల్ల.దారు సత్యానందరావు

బిల్లకుర్రులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కొత్తపేట

బిళ్లకుర్రు గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. గ్రామంలోని యెలిశెట్టివారిపాలెం, నెల్లివారిపేట, మాసాయిపేట, దేశారివారిపాలెం ఏరియాల్లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.

యానాం వార్తలు

కాంగ్రెస్ అభ్యర్థి విజయమే లక్ష్యం

ప్రజాశక్తి - యానాం

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పుదుచ్చేరి ప్రభుత్వ సిఎల్పి లీడర్, కాంగ్రెస్ ఎంఎల్ఎ వైద్యనాథన్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన యానాంలో పర్యటించారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ యానాం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మల్లాడి సత్తిరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అర్నాని దినేష్ ఘనంగా స్వాగతం పలికారు. తొలుతగా పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక జివిఎస్ హోటల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎంపీ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కామిశెట్టి రామమూర్తి, విశ్వ దివ్య, మల్లాడి వీరాస్వామి, రాయాలు, దవులూరి వతి, దున్నా చక్రవర్తి, సత్య పెరుమాళ్, లంక బంగారం, మున్నా, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ముందుగానే ప్రలోభాల జాతర

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అధికార వైసిపి మహిళా ఓటర్లకు ప్రలోభాల ఎర వేయటం సర్వత్రా విమర్శలకు దారి తీసింది. సార్వత్రిక ఎన్నికలకు నగారా మోగకుందనే అధికార పార్టీ ప్రలోభాలకు తెరలేపింది. ఈ నేపథ్యంలో వారం రోజుల ముందునుంచే అధికార పార్టీ ప్రలోభాల జోరు పెంచింది. వాలంటీర్లను ప్రసన్నం చేసుకునేందుకు విలువైన గృహోపకరణాలు అంద జేయడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అధికార యంత్రాంగం సహాయంతో పేదలందరికీ ఇళ్లు అనే పథకం పేరుతో జిల్లా వ్యాప్తంగా ఇళ్ల పట్టాల పంపిణీ ఆర్భాటంగా చేపట్టింది. గతంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హత కల్పిస్తూ పట్టాలు జారీ చేసింది. అయితే ఇప్పటికీ ప్రతి సచివాలయంలో వందల కొద్దీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాల్సి ఉన్నాయి. మరోవైపు ఓటర్ల జాబితా ఆధారంగా వలంటీర్ల ద్వారా మహిళా ఓటర్లకు ఇంటింటికి వెళ్లి చీరల పంపిణీ చేపటంపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. రాజమహేంద్రవరంలో తేదేపా నేతలు మరో అడుగు ముందుకు వేసి చీరలను దగ్గం చేశారు. మౌలిక వసతులలో ఒకటైన తాగునీ సౌకర్యంపై దృష్టి పెట్టలేకపోయారంటూ ఎద్దేవాచేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అధికార విపక్ష నేతలు ఏ మేరకు నిబంధనలు అనుసరిస్తారో వేచి చూడాలి.

రబీ సాగుకునీటి గండం

రబీ సాగుకు నీటిగండం మొదలైంది. గోదావరి నది పరివాహక ప్రాంతం కావడంతో జిల్లాలో అత్యధిక ప్రాంతాల్లో నీటి వనరులు పుష్కలంగా ఉన్న విషయం విధితమే. బహుళార్థ సాధక ప్రాజెక్టు అయిన పోలవరం పూర్తి చేస్తామంటూ ఇప్పటికి రెండు వాయిదాలు వేసింది. జాతీయ ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తి స్థాయి నిధులు కేటాయించాలనికేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీని ప్రశ్నించలేని అసమర్థతను వైసిపి ఆత్మవిమర్శ చేసుకోవాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ప్రతి ఏటా వేసవి పనులు నిర్వహించి కాల్వల ఆధునీకరణ, తూటు కాట తొలగింపు, గోదావరి డ్రెడ్జింగ్ నిర్వహించటం దశాబ్దాల కాలంగా ఆనవాయితీగా వస్తోంది. డ్రెడ్జింగ్ పనులు, పంట కాల్వల పూడిక తీత పనులు రాష్ట్ర ప్రభుత్వం అటకెక్కించింది. వ్యవసాయ రంగంలో కీలకమైన నీటి వనరులు నిల్వ చేసుకోవాలనే ముందుచూపు లేకపోవటం విమర్శలకు దారితీస్తోంది. తాజాగా శివారు పొలాలకు నీరందక నెర్రలీనుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కాల్వల ఆధునీకరణ చేపట్టాలని రైతాంగం

ఎన్నికలకు రంగం సిద్ధం

సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. అధికార వైసిపి, ప్రతిపక్ష తేదేపా ఇప్పటికే అభ్యర్థుల జాబితాను పూర్తి స్థాయిలోప్రకటించిన విషయం విధితమే. తేదేపా-బిజెపి-జనసేన కూటమి ఎంపి అభ్యర్థి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఎలక్షన్ కమిషనర్ షెడ్యూల్ కూడా ప్రకటించడంతో అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. అయితే తేదేపా-జనసేన- బిజెపి కూటమిలో ఆశావహులకు సీట్లు లేకపోవటంతో నేతలతో పాటు, కార్యకర్తలు భగ్గు మంటున్నారు. పిఠాపురం, కొవ్వూరునియోజక వర్గాల్లో ఇప్పటికే తిరుగుబావుటా ఎగరేసేందుకు సిద్ధం అయ్యారు. అధినేతలు ఏ మేరకు బుజ్జగిస్తారో వేచి చూడాల్సి ఉంది. లేని పక్షంలో కూటమి నేతలకు చుక్కెదురు తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు అధికార పార్టీలోనూ అంతర్మథనం మొదలైంది. కొన్ని నియోజక వర్గాల్లో అభ్యర్థులకు స్థాన చలనం కల్పించిన విషయం విధితమే. ఈ మేరకు అక్కడి కార్యకర్తలను కలుపుకుని వెళ్లడానికి అష్టకష్టాలు పడుతున్నారు. కార్యకర్తలతో పాటు ప్రజల నమ్మకాన్ని ఏ మేరకు పొందగలరో వేచి చూడాలి.

సిఎఎను ఉపసంహరించుకోవాలని డిమాండ్

సిపిఎం, కాంగ్రెస్, విసికెఆర్‌పిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

మత ప్రాతిపదికన దేశ ప్రజలను విడగొట్టేందుకు కేంద్రంలో బిజెపి తీసుకొచ్చిన సిఎఎ నిబంధనలను తక్షణం ఉపసంహరించుకోవాలని, సిఎఎఎన్ఆర్‌సి లను రద్దు చేయాలని సిపిఎం, కాంగ్రెస్, విసికెఆర్‌పిఐ ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద వీరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.

కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అంగ్రా మాల్యాద్రి, ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు డిబి.లోక్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమలుకోసం నిబంధనలు ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన, దేశ సమైక్యతకు ప్రమాదకరమైన, ముస్లిం మైనారిటీలను లక్ష్యం చేసుకుని ప్రకటించబడిన ఈ సిఎఎ నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2019లో ఆమోదించబడిన సిఎఎ చట్టాన్ని ప్రజాందోళన వల్ల అయిదేళ్ల మూలన పెట్టి, ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగా దాన్ని అమలు పరిచేందుకు నిబంధనల నోటిఫికేషన్ ప్రకటించడం స్పష్టంగా ఎన్నికల్లో ప్రయోజనం పొందేందుకు బిజెపి ఆడుతున్న ప్రమాదకరమైన నాటకంలో భాగమే అని అన్నారు ఈ చట్టం వల్ల దేశంలో ఉద్రిక్తతలు ఏర్పడతాయని మనలాంటి రాష్ట్రంలో అశాంతి నెలకొంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం 2019లో చేసిన పౌరసత్వ సవరణ చట్టం దేశంలోని ప్రజలను మతాలవారీగా విడగొడుతుందన్నారు.

కుల, మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా దేశ పౌరులందరూ చట్టం ముందు సమానమేనని చెబుతున్న భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ చట్టం దేశంలోని ముస్లిం ప్రజానీకం పట్ల తీవ్రమైన వివక్షను ప్రదర్శిస్తోంది.ఇప్పటికే ఈ చట్టంపట్ల దేశవ్యాపితంగా ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతుందని అన్నారు. అస్సాంతో సహా ఈశాన్య రాష్ట్రాల్లోని మూలవాసులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నారని కేరళ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయబోమని ప్రకటించాయి. కానీ అన్ని విషయాల్లోనూ బిజెపికి మోకరిల్లిన మన రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మాత్రం దీనిపై నోరుమెదపడం లేదు. వైసిపి రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయబోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ప్రజలంతా ఓడించాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, విసికె జిల్లా అధ్యక్షులు బొంతు రమణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడిపూడి శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్, పీతల రాంచంద్రరావు నాయకులు బుంగ సత్యనారాయణ, పాము బాలయ్య, బళ్ళ వర్తియాలు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో ధర్నా నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

18 నుంచి పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో సోమవారం నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

మండపేట టెన్త్ పరీక్షలు ఈ నెల 18వ తేదీ సోమవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మండల విద్యా శాఖాధికారి నాయుడు రామ చంద్రరావు అన్నారు. శనివారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఈ ఏడాది మండపేట మండలానికి సంబంధించి మొత్తం 1800 మంది పరీక్షలకు హాజరవుతుండగా వీరిలో బాలురు 939 బాలికలు 861 మంది ఉన్నారన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 1101, ప్రైవేటు పాఠశాల నుంచి 789 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ఇందులో ఇంగ్లీష్ మీడియం 1543 మంది విద్యార్థులు తెలుగు మీడియం 257 మంది ఉన్నారన్నారు. మండపేట పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భాష్యం, బాలిక ఉన్నత పాఠశాల, సెంటెన్స్, మండలంలో తాపేశ్వరంలోని శ్రీ చైతన్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ద్వారపూడి, ఏడిద గ్రామంలో ఉన్న బాలిక, జెడిపి ఉన్నత పాఠశాలను ప్రభుత్వం పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేసిందన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్ ను తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలన్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రానికి తీసుకురాకూడదన్నారు. **కపిలేశ్వరపురం** మండలంలోని ఈనెల 18వ తేదీ నుంచి జరిగే టెన్త్ తరగతి పరీక్షలకు పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఒ కె. తాతారావు శనివారం తెలిపారు. మండలం లోని రెండు పరీక్ష కేంద్రాలైన అంగర, కపిలేశ్వరపురం పరీక్ష కేంద్రాల లో 472 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు వ్రాయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అంగర పరీక్ష కేంద్రంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 348 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, కపిలేశ్వరపురం పరీక్ష కేంద్రంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 135 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. వాక తిప్ప జెడ్‌పి హైస్కూల్ కు చెందిన 23మంది విద్యార్థులు కె .గంగ వరం మండలం పామరు హై స్కూల్ లో పరీక్షలు రాస్తారన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు విద్యార్థులకు పరీక్షలు జరుగనున్నాయన్నారు. పరీక్ష కేంద్రాలకు గంట ముందుగా ప్రతి విద్యార్థి హాజరు కావాల్సి ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. **మామిడికుదురు** మండలంలోని టెన్త్ పరీక్షలకు 6 కేంద్రాలు ఏర్పాటు చేశామని,1129మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీ నారాయణ శనివారం తెలిపారు. మండలం లోని మొగలికుదురు శ్రీ చైతన్య హైస్కూల్ నుండి 255మంది, మొగలికుదురు హైస్కూల్ నుండి 239, లూటుకుర్రులో 193, పాశర్లపూడి బాడవ జెడ్‌పి స్కూల్ నుండి 140 మంది, మామిడికుదురు హైస్కూల్ నుండి 182మంది, అప్పనపల్లి హైస్కూల్ నుండి 12 0మంది పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు పరీక్షా కేంద్రాలకు గంట ముందుగా ప్రతి విద్యార్థి హాజరు కావాల్సి ఉందన్నారు.



పి.గన్నవరంలో సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న విప్పర్తి వేణుగోపాలరావు

సిఎం సహాయ నిధి చెక్కుల అందజేత

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం వైసిపి కార్యాలయం వద్ద శనివారం 76 మంది లబ్ది దారులకు రూ28.38 లక్షల విలువైన సిఎం సహాయ నిధి చెక్కులను పి.గన్నవరం వైసిపి ఇంచార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంబాజీపేట ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, పి.గన్నవరం సర్పంచ్ ఒ సుమాలు, అధ్యక్షులు తోలేటి బంగారు నాయుడు, పి.గన్నవరం, అంబాజీపేట మండల పార్టీ అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు, విత్తనాల ఇంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరంలో శనివారం గ్రామశాఖ అధ్యక్షులు కడలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, మండలశాఖ అధ్యక్షులు కొమ్ముల రాము అధ్యక్షతన వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.గన్నవరం వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ టిడిపి నుండి వైసిపి లోకి చేరిన పలువురికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ జగనే మళ్ళీ సర్కార్ ప్రజలలోకి వెళ్లాలన్నారు. ఆయన ముస్లిం మత పెద్దలను కలిశారు. సమావేశం లో జక్కంపూడి తాతాజీ, తేతలి మోహన్ రెడ్డి, నెల్లి దుర్గ ప్రసాద్, తులగాపోలా కృష్ణ, జాలెం అనుష తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అనురాధకు అధిష్ఠానం మొండి చేయి

ప్రజాశక్తి -అమలాపురం

అమలాపురం పార్లమెంటు వైసిపి అభ్యర్థిగా రాజోలు సిట్టింగ్ ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావును అధిష్ఠానం ప్రకటించింది. ప్రస్తుత అమలాపురం ఎంపీ చింతా అనురాధకు పార్టీ అధిష్ఠానం మొండి చేయి చూపింది. రాపాక ఎంపీ అభ్యర్థి అంటూ ప్రచారం సాగింది. ఇటీవలే పి గన్నవరం వచ్చిన వైసిపి ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ ఇన్‌చార్జ్ మిథున్ రెడ్డి సమక్షంలోనే రాపాక అమలాపురం పార్లమెంటుకు పోటీ చేస్తున్నట్లు ప్రకటించుకున్నారు. దీనికి బదులు గా మిథున్ రెడ్డి అమలాపురం ఎంపీ అభ్యర్థిగా అధిష్ఠానం ఇంకా ఎవరిని ఖరారు చేయలేదని ఎంపీ అభ్యర్థిని పార్టీ అధిష్ఠానం ప్రకటిస్తుందని అన్నారు. శనివారం పార్టీ అధిష్ఠానం నుండి అధికారికంగా అమలాపురం ఎంపీ అభ్యర్థిగా రాపాక పేరును ఖరారు చేస్తూ ప్రకటన విడుదల చేసింది.

దీంతో ప్రస్తుత ఎంపీగా ఉన్న అనురాధ అధిష్ఠానంపై గుర్రు గా ఉన్నట్లు తెలుస్తోంది. అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ ను ఆ గన్నవరం పంపుతానని సిఎం జగన్ గతంలో హామీ ఇచ్చారు. రాజోలు కొత్త ఇన్‌చార్జ్ ప్రకటించారు.అయితే ఆమె పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థిగా వెళ్లాలని భావించిన జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ రావును పి .గన్నవరం అభ్యర్థిగా ప్రకటించారు. ఆ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి మంత్రి పినిపే విశ్వరూప్ ను ప్రకటించారు. దీంతో ఎంపీ అనురాధకు ఎక్కడ పోటీ చేసే అవకాశం పార్టీ అధిష్ఠానం ఇవ్వలేదు.

అమరజీవికి ఘన నివాళి



ద్రాక్షారామంలో పొట్టి శ్రీరాములు జయంతి

ప్రజాశక్తి-యంత్రాంగం

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అమలాపురం ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీ యుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎడిషన్ ఎస్‌పి షేక్ ఖాదర్ బాషా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, సిపిఒ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ద్రాక్షారామ లో శనివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం వైస్సార్ బిసి సంఘం అధ్యక్షుడు యాళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యం లో పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం నిర్వహించారు. ద్రాక్షారామ వాసవీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో మేడిశెట్టి శ్రీనివాస్, కోటిపల్లి సూరిబాబు, మండపాటి ప్రసాద్, అడపా సూరిపండు, మండపాటి భీమశంకరం శంకరం తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సంఘమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాల ఆధ్వర్యంలో తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

మండపేట సంఘమేశ్వర కాలని లో పొట్టిశ్రీరాములు జయంతి..

అమల్లోకి ఎన్నికల నిబంధనలు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రామచంద్రపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం మూడు గంటల నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ప్రతి ఒక్కరు ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని ఎలక్షన్ కమిషన్ నిబంధనలు పాటించాలని రామచంద్రపురం ఆర్‌డిఒ సుధా సాగర్ తెలిపారు. ఆయన వివిధ రాజకీయ పార్టీలతో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చేయని పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో ఉన్న ఫ్లెక్సీలను, బ్యానర్లను, రెండు రోజుల్లో తొలగించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదేవిధంగా రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు ఉపయోగించ రాదని తెలిపారు. ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆయన సూచించారు. ముఖ్యమైన కూడళ్లలో వాహనాల తనిఖీలు ఏర్పాట్లు చేశామని ఆయన వివరించారు. కార్యక్రమంలో రామచంద్రపురం డిఎస్‌పి, సిఐలతో పాటు రామచంద్రపురం, కె.గంగవరం మండలాలకు చెందిన తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ సుధాసాగర్

పట్టణంలో తనిఖీ కేంద్రం ఏర్పాటు

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే శనివారం సాయంత్రం నుంచి రామచంద్రపురం బైపాస్ రోడ్ లో తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. రామచంద్రపురం పోలీసు , రెవెన్యూ అధికారులు కలిసి ఈ తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం ఆయా వాహనాలను పోలీసు అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ తనిఖీ కేంద్రాలు పనిచేస్తాయని ఈ సందర్భంగా పోలీసు అధికారులు వివరించారు.

వైసిపి కార్యకర్తలతో గొల్లపల్లి సమావేశం

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో శనివారం బొలిశెట్టి భగవాన్ అధ్యక్షతన ఏడు గ్రామాల వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజోలు వైసిపి అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికలో ఎస్‌సి, బిసి, మైనార్టీలతో పాటు మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే మళ్లీ జగనన్న రావాలని పార్టీ శ్రేణులకు తెలియజేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశం లో ఎంపిపి కుసుమ వనజకుమారి, సూరి సెట్టి బాబీ, కటకంసెట్టి ఆదిత్య, చెట్ల సత్యనారాయణ, మంగిన సింహాద్రి, కుసుమ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో అధిక పోషకాలు

ప్రజాశక్తి - ఆలమూరు

చిరుధాన్యాల్లో అధిక పోషక లాభాలు ఉన్నందున వాటిని తప్పక వినియోగించాలని చెముడులంక సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి అంగన్‌వాడీలకు సూచించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె అంగన్‌వాడీలను ఆదేశించారు.

మండలంలోని మడికి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమానికి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలను ఉపయోగించే విధానం, ఉత్తమ పోషకాహారం, పరిశుభ్రత గురించి ఏ వివరించారు. అదేవిధంగా బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి వరించారు. చిరు ధాన్యాలతో వండిన ఆహార పదార్థాలతో అంగన్‌వాడీల వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు.

ఈ కార్యక్రమంలో కె.మెర్సీ ఫ్లోరెన్సీ, సి.హెచ్.భాను కుమారి, పి.సత్యవతి, పి.రమణ, సి.హెచ్.మంగతాయారు, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూపర్‌వైజర్ వరలక్ష్మి

పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం, భావనారాయణపురం, డో.నెం. 6-48కు నివాసియైన శీలం సురేష్ గారి భార్య శీలం కుమారి, వయస్సు 33 సంలు అను నేను యూఏఇలోని తెలియజేయునది ఏమనగా, నేను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టును ది.10-03-2024వ తేదీ ఉదయం 10.30 నిలకు జెరాక్స్ తీయు నిమిత్తము నా ఇంటి వద్ద నుండి సర్పవరం వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. Y5201467 పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున పోగొట్టుకొన్న పాస్‌పోర్టు దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

శీలం కుమారి
W/o. సురేష్, డో.నెం.6-48, భావనారాయణపురం, సర్పవరం కాకినాడ, సెల్: 95420 22554